201) లలిత

ప॥ ఎన్నటికి జీవుడిక నీడేరేది। పన్ను కొనేటి చింతలే బలిసీగాని॥

చ॥ కలరు వివేకులు కలదిటు ధర్మము। కలడు దైవము నేడు గావలెనంటే।
వలపనిసందేహాన వట్టిజాలిబొరలేటి। తలపోత లేమిటికో తడబడీ గాని॥

చ॥ వున్నవి వేదశాస్త్రాలు వున్నది విశ్వాసము। వున్నవా డాచార్యుడు వుపదేశించ।
తన్నుదానే మోసపోయి తత్వము నిశ్చయించక। మిన్నక చంచలమే లో మెరసీ గాని॥

************************************************************************************************************



చ॥ యివిగో పుణ్యనిధులు యిదిగో సంకీర్తన। వివరింప వీడిగో శ్రీవేంకటేశుడు।
భవములచే భ్రమసి బహుసంగతులచేత। యివల నామన సిప్పుడెఱిగీ గాని॥